12

# ఈ లోకంలో నీ ఆఖరి రోజు ఎలా గడుపుతావు

## (2 రాజులు 2:1-18)

ఏలీయా జీవిత సంగ్రహ సరళి చివరి అంచుకు చేరేసరికి, ఎందుచేతనో నాకు కొంచెం దుఃఖం కలుగుతుంది. నేను ఈ పఠనమును ప్రారంభించినప్పుడు ఏలీయా నాకు అంత పరచితుడు కాదు. కాని నెలలు గడిచిన కొలది నాకతడు స్నేహితుడైనాడు.

2 రాజులు 2:1–18 ప్రారంభంనుండే నాటకీయంగా, ఉత్సాహభరితంగా మొదలవుతూ రానురాను ఒకరి జీవితంలో యింతకు మించిన మలుపులేదన్నట్టుగా మన కళ్ళకు కట్టినట్టుగా పరిస్థితులు మనకు గ్రాహ్యమవుతాయి. ప్రపంచ చరిత్ర అంతటిలో యిప్పటివరకు చావు చూడకుండ పరలోకానికి వెళ్ళినవారు యిద్దరే యిద్దరున్నారు. హనోకు (ఆదికాండము 5) మరియు ఏలీయా (2 రాజులు 2).

ఏలీయా జీవితం ఎలా ముగింపు కావాలని మనం కోరుకుందాం? అతని శత్రువులద్వారా మాత్రం అతడు చంపబడలేదు. ఏలీయాకు ఆకాశంనుండి అగ్ని రప్పించగల శక్తి సామార్థ్యాలుగలవాడు గనుక అతని శత్రువులు ద్వారా మాత్రం అతడు చంపబడలేదు. మరోవిధంగా చూస్తే అతడు మరణశయ్య మీద ఉండి రేపో మాపో చచ్చి పోతాడు అన్నంత స్థితిలో ఉండడం కూడ మనం ఊహించలేము. అతడెంతో అసాధారణమైన జీవితాన్ని జీవించియున్నాడు. అదే సరళిలో అతనికి విశేషమైన జీవన ముగింపు ఉండడం ఎంతైనా సబబే.

“ఈ లోకంలో నీ ఆఖరి రోజు ఎలా గడుపుతావు” అనే దానిని గూర్చి యిప్పుడు ఆలోచించుదాం. 2 రాజులు 2:1–18లో ఏలీయా ఎలా గడిపాడో మనకు చెప్పబడింది.

ఒకవేళ రేపే ఈ భూమిమీద చివరి రోజు అని గనుక ఖచ్చితంగా ఎరిగియుంటే యిక ఆ రోజును నీవు ఎలా గడుపుతావు. ఈ ప్రశ్న ఎంతో మంది ప్రజలను యిట్టే ఆకట్టుకుంటున్నది. అంతేకాదు ప్రతి కథల్లో, పుస్తకాల్లో, నాటకాల్లో చివరకు సినిమాల్లో కూడ యింకా కొన్ని గంటలకు చస్తాడని తెలుసుకున్న వ్యక్తి యొక్క మానసిక స్థితి అతని చేష్టలు గురించి వివరణలు, చిత్రీకరణలు చూస్తాం. ఒకవేళ గనుక క్రీస్తు రాకకు యింకా ఇరవై నాల్గు గంటలు మాత్రమే ఉన్నదని తర్వాత ప్రపంచం అంతమై పోతుంది, దాని ఉనికి యిక ఉండదు అని గనుక మన గ్రహింపుకు వస్తే, నేను ఏమని ఊహించుకుంటున్నానంటే ప్రజలంతా రెండు గుంపులుగా విడి పోతారు అని: ఒక గుంపు నిరంతర ప్రార్ధనలోకి ఎంతో తగ్గింపుతో పశ్చాత్తాప హృదయంతో ఉంటారు. ప్రతి సంఘం జనంతో కిటకిటలాడి పోతుంది. మరో గుంపు యిష్టానుసారంగా తిని త్రాగుతూ పాపంలో పూర్తిగా మునిగిపోతారు, వారేమంటారంటే, “రేపు చనిపోదుము

గనుక తిందము త్రాగుదము" (1 కొరింథీయులకు 15:32).

యిప్పటివరకు మనలను గురించి మనం ఆలోచించాం. అంటే ఈ లోకంలో మనం బ్రతికేది కొద్దికాలమే అన్న పరిజ్ఞానాన్ని మనం పొందినప్పుడు మన హావభావాలు ఎలావుంటాయో అన్న విషయం గురించి మరియు ఏలీయా తను భూమి పైనుండి పైకెత్తబడతాడు అన్న విషయం తెలుసుకున్నప్పుడు అతని భావాలు, ప్రవృత్తి, ఎలావుందోనన్న విషయం మనం ప్రత్యేకంగా ఊహించుకోనవసరం లేదు. ఈ అధ్యాయం యిలా ప్రారంభమవుతుంది, "*యెహోవా సుడిగాలిచేత ఏలీయాను ఆకాశమునకు ఆరోహణము చేయింపబోవు కాలమున* ఏలీయాయు ఎలీషాయు కూడి గిల్గాలునుండి వెళ్లుచుండిరి" (1 వచనం; నొక్కి చెప్పింది నాది). ఏలీయా ఎలీషాతో యిలా అన్నాడు, "అయితే *నీయొద్దనుండి తీయబడినప్పుడు* నేను నీకు కనబడినయెడల ఆ ప్రకారము నీకు లభించును" (10 వచనం; నొక్కి చెప్పింది నాది).

ఏలీయా తనది ఈ భూమిపై ఆఖరి రోజు అని తెలిసినప్పటికి ఎలా నిబ్బరంగా ఆ దినం గడిపిన విషయం చూద్దాం. మన జీవితాల్లో కూడ ఈ భూమిమీద మన ఆఖరి రోజు బహుశ అదేవిధంగా గడిపాలి.

## మీ చివరి రోజు దేవుని చిత్తాన్ని నెరవేర్చుచు గడపండి (2:1, 2)

> యెహోవా సుడిగాలిచేత ఏలీయాను ఆకాశమునకు ఆరోహణము చేయింపబోవు కాలమున ఏలీయాయు ఎలీషాయు కూడి గిల్గాలునుండి వెళ్లుచుండగా ఏలీయా - యెహోవా నన్ను బేతేలునకు పొమ్మని సెలవిచ్చియున్నాడు గనుక నీవు దయచేసి యిక్కడ నుండుమని ఎలీషాతో అనెను. ఎలీషా - యెహోవా జీవముతోడు, నీ జీవముతోడు, నేను నిన్ను విడువనని చెప్పగా వారిద్దరును బేతేలునకు ప్రయాణము చేసిరి (1, 2 వచనాలు).

మనం మొట్ట మొదట (1 రాజులు 17:1)లో ఏలీయాను కలిసినప్పుడు, అతడు ప్రభువు ముందు నిలిచిన వ్యక్తిగా యజమాని చెప్పినది తక్షణమే చేయడానికి సంసిద్ధుడైనట్టు చూస్తున్నాం. ఏలీయాకు "యెహోవా వాక్కు" వెంటవెంటనే రావడం అతడు దానికి స్పందించడం మనం చూచాం. ఈ కథ ప్రారంభంలో, ఏలీయా గిల్గాలునొద్దయున్నాడు, ఈ గిల్గాలు ఎంతో ప్రసిద్ధి చెందిన స్థలం, దీన్నే యెహోషువ ఆక్రమించుకొన్న స్థలం మరియు యెహోవా మరలా మాట్లాడినాడు. "*దేవుడు* నన్ను బేతేలు వరకు పంపించాడు" అంటున్నాడు ఏలీయా.

కాబట్టి ఏలీయా, ఎలీషాలు బేతేలుకు వెళ్ళినారు (2వ వచనం) ఈ అధ్యాయం గురించి ఎంతో ఆసక్తివంతమైన వివరాలు ఇక్కడున్నాయి: 1వ వచనం ప్రకారం, ఏలీయా పరమునకు ఎత్తబడిన సంఘటనకు దారి తీస్తుంది. మనం 8నుండి 11వరకు ఉన్న భాగంలో యొర్దాను నది యొక్క తూర్పు దిక్కునుండి అతడు "పైకెత్తబడడం" జరిగింది అని మనం గ్రహించుచున్నాము. ఏదేమైనా, ఏలీయా తన తుది గమ్యం అలా వుంటుందన్న సంగతి ముందుగా ఎరిగినట్టు లేదు. దేవుడు తనను ఎక్కడికెళ్ళమని ఆజ్ఞాపిస్తే అక్కడకి వెళ్ళినాడు, గిల్గాలునుండి బేతేలుకు వెళ్ళినాడు. బేతేలు నుండి యెరికోకు వెళ్ళినాడు, యెరికోనుండి యొర్దాను నదికి వెళ్ళినాడు. ఆ దూరం ఫోర్ట్ వర్త్‌నుండ ఆస్టిన్ ఓక్లహోమా మరియు కన్సాస్ పట్టణం గుండా వెళ్ళితే ఎంత దూరమో ఆ దూరానికి సమానమైనది అని చెప్పవచ్చు. దేవుడు

బేతేలుకెళ్ళమని ఏలీయాతో అన్నాడు అతడు వెళ్ళాడు. దేవుడు యెరికోకు వెళ్ళమన్నాడు అతడు వెళ్ళినాడు. దేవుడు ఏలీయాను యొర్దానుకు వెళ్ళమన్నాడు అతడు వెళ్ళినాడు. దేవుడు ఏలీయాతో "యిక యిప్పుడు పరలోకానికివెళ్ళే సమయం" ఆసన్నమైంది అంటే అతను వెంటనే వెళ్ళినాడు. మన విధేయత విధానము అంతా అలానే ఉండాలి – అనవసరంగా వాదించకూడదు, సాకులు చెప్ప కూడదు. "ప్రభువా నేనేది చేయాలని మీరు చెబుతారో అది నేను చేస్తాను." మీరు నన్ను "ఎక్కడికి వెళ్ళమని చెబుతారో అక్కడికి వెళతాను."

ఏలీయా ఆ దినమంతా దేవుని చిత్తాన్ని నెరవేర్చడంలో గడిపినాడు. ఏలీయా యొక్క చివరి దినాలనన్నింటిని సంక్షిప్తంగా చూడాలంటే హనోకు అన్న మాటలను మనం అడిగి గ్రహించవచ్చు: "[ఏలీయా] దేవునితో నడిచినాడు; తరువాత దేవుడతని తీసికొనిపోయెను గనుక అతడు లేకపోయెను" (ఆదికాండము 5:24).

## దైవ భక్తిగల స్నేహితులతో నీ చివరి దినాన్ని గడుపుము (2:1, 2)

ఈ మధ్య ఒక టి.వి. కార్యక్రమంలో ఒక ముఖ్యమైన పాత్రధారి యిలా అన్నాడు, నేను గుంపులో కలిసి తిరగాలన్న పట్టింపు నాకులేదు." ఏలీయా కూడ అటువంటి మనస్తత్వంగలవాడే. అతడు దేవుని యొక్క ఒంటరి సైన్యంలాంటివాడు కర్మెలు పర్వతం మీద బయలు ప్రవక్తలందరిని సవాలు చేసి నిలిచినవాడు. అతని తత్వం, వేదాంతం, నమ్మకం ఏమంటే, "నీవు గనుక ఒంటరిగా ప్రయాణం చేశావంటే బహశ వేగంగా ప్రయాణం చేయగలవు" అని.

అయినప్పటికి ఏలీయాకు ఒక స్నేహితుడు తోడుకావాలని దేవునికి తెలుసు. ఏలీయా ఒక సారి ఎంతో నిరుత్సాహంతో ఉండినప్పుడు "నేనొక్కడను మాత్రమే విడిచిపెట్టబడి యున్నా" అన్నాడు (1 రాజులు 18:22; 11:10, 14). "అది సత్యం కాదు" అంటూ దేవుడు అంటున్నాడు. అక్కడ ఏడువేల మంది యింకా నమ్మకస్తులైనవారున్నారని వారి గురించి ప్రస్తావించాడు. ఏలీయాకు, ఎలీషా అన్న పేరుగలవాన్ని సహాయానికిచ్చాడు (1 రాజులు 19:16–21). ఆ దినంనుండి ఎలీషా ఏలీయాకు సేవకునిగా ఉండి అతనితో కలసి ప్రయాణం చేశాడు. అతడు కేవలం ఒక సేవకునిగా, లేక పనివాడుగా మాత్రమే కాదు స్నేహితుడంత సన్నిహితునిగా ఉన్నాడు. ఏలీయా స్వభావసిద్ధంగా అంత సులువుగా అర్థమయ్యేవాడు కాదు అతన్ని తెలుసుకోవాలన్నా అందడు. కాని ఎలీషా ఏలీయాలో యితరులెవరిలో లేని ప్రత్యేకతను గుర్తించాడు. అందుకే అతన్ని తన స్నేహితునిగా పరిగణించాడు. ఏలీయా తన చివరి దినమున ఎలీషా తన ప్రక్కనే ఉండగా గడిపినాడు.

ఈ పాఠ్య భాగాన్ని చదువుచున్న పాఠకులు "ఒక్క నిమిషం ఆగండి" అని అనవచ్చు, "ఏలీయా ఎలీషాను వదలించుకోవాలని" చూచాడు. "నీవు గిల్గాలులో ఉండిపో నేను ముందుకెళ్ళతానని ఏలీయా ఎలీషాతో అన్నాడు గదా." అందుకు ఎలీషా జవాబిచ్చాడు, "యెహోవా జీవముతోడు, నీ జీవముతోడు, నేను నిన్ను విడువనని చెప్పెను" (2 వచనం). వాస్తవానికి ఈ అధ్యాయంలో వారు ఆగిన ప్రతి చోట యిదే జరిగింది.

పండితులు ఈ విషయంలో కొంత తర్జనభర్జనలు కలిగియున్నారు. అసలు ఏలీయా ఏం సాధించాలని ప్రయత్నిస్తున్నాడు? మొట్టమొదటిగా మనకిది ఎలా కనిపిస్తుందంటే అసలు ఏలీయాకు ఎలీషా తన వెంట రావడం యిష్టంలేదా అని. కాని ఈ కథ చివరి భాగంలో

ఏలీయా ఎలీషాతో అంటున్న మాటలనుబట్టి చూస్తే తను పరమునకెత్తబడే సమయంలో తనతో ఉన్నాడు గనుక అతనికి గొప్ప ప్రతిఫలం కలుగుతుంది అని చెప్పినాడు. యింతా జరిగిన తర్వాత ఏలీయా ఎలీషాను వదిలించుకోడానికి ప్రయత్నించాడని ఎందుకనుకుంటాం.

కొందరేం సలహాయిస్తారంటే, ఏలీయాకు ఈ వీడ్కోలు వ్యవహారాలు అసలు పనికి రావు. యిప్పుడు నాకు నా భార్య జో సంగతి గుర్తుకు వస్తుంది. ఆమె తనకు గుడ్‌బై చెప్పటానికి ఎయిర్‌పోర్టుకు ఒక్కరికంటే ఎక్కువ మందిరావద్దని హెచ్చరిక చేస్తుంది. యిక్కడ ఏలీయా కూడ ఆ సుధీర్ఘ ప్రయాణంలో ఎలీషాకు కష్టం కలిగించకూడదనే అలా చేసివుంటాడు. ఏమో అదికూడ ఏమంత సబబుగా లేదు సుమా!

నేను చదివి దీనంతటికి కనుగొన్న సరియైన జవాబు ఏమనగా, ఏలీయా ఎలీషాను పరీక్షించుచున్నాడు. నయోమి రూతు కథ మీకు బహుశ గుర్తుకు రావచ్చు. నయోమి రూతును ఆమె స్వదేశంలోనే నిలిచి పొమ్మని అడగడం (రూతు 1:11-13). "నీకోసం నాకింక కుమారులెవరు లేరు" అంతేగాక "నీ దేశం కాని దేశంలో ఏదో పరదేశిగా ఉండాల్సివస్తుంది" అన్నది నయోమి రూతుతో. బహుశ ఏలీయా మాటల్లో ఎలీషా యొక్క స్నేహం ఎంత గట్టిగా ఉందో తెలుసుకోడానికేనని అర్థమవుతుంది. ఒకవేళ గనుక అదొక పరీక్ష అయుంటే ఎలీషా గొప్పగా ఉత్తీర్ణుడైనాడని చెప్పవచ్చు. "యిక్కడ నిలిచిపో" అని ఏలీయా అన్నప్పుడు ఎలీషా "నీ జీవముతోడు యెహోవా జీవముతోడు నేను నిన్ను విడువను" అన్నాడు. అంటే ఎలీషా ఏమన్నట్లంటే, "నీవు నన్ను కావాలి అనుకున్నా వద్దనుకున్నా, నీకు తప్పక నా అవసరతవున్నది" అని. "నీ స్నేహితునిగా ఉన్నాను నిన్ను విడనాడను."

స్నేహితులంటే ఎంత అద్భుతం. "నరుడు ఒంటరిగా ఉండుట మంచిది కాదు" (ఆదికాండము 2:18). యుక్తమైన దాన్ని చేయడానికి, మనలను ప్రోత్సహించడానికి మనకు కొందరు ఆప్తులు కావాలి - దేవునితో ఉన్న దావీదును యోనాతాను ఎలా బలపర్చినాడో అలాంటి వాళ్ళు కావాలి (1 సమూయేలు 23:16, అక్షరార్థం). మనకు ఎంతో సన్నిహితులైన స్నేహితులుంటారు, మన కుటుంబాల్లో ప్రభువునందు కూడ ఆత్మీయులుంటారు: దైవ భక్తిగల భార్య లేక భర్త, క్రైస్తవ తల్లిదండ్రులు, క్రైస్తవ పిల్లలు, ఒక వేళ గనుక భూమి మీద మనకు ఈ రోజు చివరి రోజని తెలిస్తే యిలాంటి వారితో యిలాంటి స్నేహితులతో ఆ రోజు గడుపుతాం కదూ, ఎందుకంటే వారి స్నేహం, వారి సన్నిహితం మనక్షేమాభివృద్ధికి దారితీస్తుంది కాబట్టి.

## మీ ఆఖరి రోజు దేవుని సేవలో గడపండి (2:2-5)

ఏలీయా ప్రయాణ సౌరభం అంతా చిన్న పిల్లలాట నిక్షేపాల వేట అనే ఆటలాగ ఉంది. నిధులు వెదికే ఆట అనవచ్చు: "బీరువా దగ్గర కెళ్ళు" అంటారు, తీరా బీరువా దగ్గరకెళ్ళగానే అక్కడ "ఆ గదిలోకి వెళ్ళు" అని వ్రాసిన చీటి పెట్టివుంటుంది. ఆ గదిలో వెళ్ళగానే అక్కడ "అదిగో ఆ బెడ్డు క్రింద చూడు" అని చీటి ఉంటుంది. మరి ఎందుకీ అడ్డదిడ్డ ప్రయాణం? దానికేమన్నా ఉద్దేశం ఉందా, మరివుంటే ఆ ఉద్దేశమేంటి? దానికి జవాబు ఈ క్రింది వచనాల్లో ఉన్నట్లుంది:

> వారిద్దరును బేతేలునకు ప్రయాణము చేసిరి. బేతేలులో ఉన్న ప్రవక్త శిష్యులు ఎలీషా యొద్దకు వచ్చి – నేడు యెహోవా నీయొద్దనుండి నీ గురువును పరమునకు తీసికొని పోవునని నీవెరుగుదువా అని ఎలీషాను అడుగగా అతడు – నేనెరుగుదును, మీరు ఊరకుండుడనెను. పిమ్మట ఏలీయా – ఎలీషా, యెహోవా నన్ను యెరికోకు పొమ్మని సెలవిచ్చియున్నాడు గనుక నీవు దయచేసి యిక్కడే ఉండుమని ఏలీషాతో అనగా అతడు యెహోవా జీవముతోడు నీ జీవముతోడు, నేను నిన్ను విడువననెను గనుక వారిద్దరు యెరికోకు ప్రయాణము చేసిరి. యెరికోలో ఉన్న ప్రవక్తల శిష్యులు ఎలీషాయొద్దకు వచ్చి – నేడు యెహోవా నీయొద్దనుండి నీ గురువును పరమునకు తీసికొని పోవునని నీ వెరుగుదువా అని ఎలీషాను అడుగగా అతడు – నేనెరుగుదును మీరు ఊరకుండుడనెను (2బి–5 వచనాలు).

ఒక పండితుడంటాడు ఈ ప్రయాణం దర్శించిన స్థలాలు ప్రత్యేకమైనవి వాటికి చారిత్రాత్మకంగా ఎన్నెన్నో జ్ఞాపకాలు ముడిపడియున్నాయి కూడ అని అంటున్నాడు. నిశ్చయంగా ఈ మూడు కూడ చారిత్రాత్మక స్థలాలు: గిల్గాలు (ఇది యెహోషువ అనుభవంతో ముడి పడివుంది), ఒక ప్రారంభ స్థలం. బేతేలు అంటే "దేవుని యిల్లు" బలిపీఠమున్న స్థలం. యిక్కడికే అబ్రహాము అతని కుటుంబ సభ్యులు తరచుగా వెళ్ళేవారు. యెహోషువకు దేవుని ప్రజలకు ఎరికో ఒక గొప్ప విజయ సంకేతంగా ఉంది. అయినప్పటికి దేవుడు ఏలీయాకు నడిచే పని పెట్టాడు. అతని పాత జ్ఞాపకాలన్నిటిని పురికొల్పడానికి. దీనికి జవాబు బాగా స్పష్టమైనదేనని నాకు తెలుసు: ఈ పట్టణాలన్ని ప్రవక్తల పాఠశాలల ప్రాంతాలు (లివింగ్ బైబిల్ స్పష్టపరచే అర్థమేమంటే "బేతేలు సెమినరీ" మరియు "ఎరికో సెమినరీ" అని. మనమైతే బేతేలు పిటియస్. అంటున్నాము [ప్రీచర్స్ ట్రెయినింగ్ స్కూల్, మరియు ఎరికో పిటియస్]. ఏలీయా ఈ పాఠశాలలను దర్శించడంలో ఉద్దేశం చివరికి బరువు బాధ్యతలను గుర్తు చేయడానికి – మోషే, యెహోషువ, మరియు యేసు వారి వారి సహచరులకు బాధ్యతలు బాగా నిర్వర్తించవలసిందిగా నచ్చ జెప్పడానికి వారు చేసిన రీతిగా.

యిక్కడ "ప్రవక్తల కుమారులు" అంటే వీళ్ళందరికి ప్రవక్తలైన తండ్రులున్నారని కాదు. "ఫలాని కుమారులు" (son of) అన్న మాట హెబ్రీ వాడుకపదం అంటే దాని అర్థం "ఆ లక్షణాల్లో పాలిభాగస్తులైన" అని. వీళ్ళంతా ప్రవక్తలుగా ట్రెయినింగ్ తీసుకుంటున్న వాళ్ళు. ఈ రోజుల్లో మనం బోధకులంగా తర్ఫీదవుతున్న ట్రెయినీలు అని పిలుస్తాం.

మనం ఈ పాఠశాలల గురించి వాటితో ఏలీయాకున్న సంబంధం గూర్చి కొంచెం లోతుగా తెలుసుకుంటే మంచిదని నా అభిలాష. సమూయేలు దినాల్లో కూడ యిలాంటి పాఠశాలలే ప్రారంభించబడినవి. కాని ఏలీయా ఎలీషాల రోజుల్లో అవి బాగా విస్తరించి ముమ్మరమైనవి. ఏలీయా ఈ పాఠశాలలన్నింటిని స్వయంగా నిర్వహించాడన్న విషయం సంప్రదాయంగా వాడుకలోవున్నది. బహుశ యిది వాస్తవమైయుండవచ్చు. ఎందుకంటే, ఏలీయా స్థానం ఎలీషా తీసుకున్నాడు. గతంలో ఎలీషా ఈ పాఠశాలలతో సన్నిహితంగా ఉన్నాడు కూడ (2 రాజులు 6:1; మొదలైనవి).

ఏలీయా చిట్టచివరిగా ఈ పాఠశాలను దర్శించినప్పుడు ఏం జరిగిందో తెలుసుకోవాలనిపిస్తుంది. ప్రతిసారి ప్రవక్తల కుమారులు ఎలీషా దగ్గరకొచ్చి "మీ యజమానిని యెహోవా ఈ రోజు నీవద్దనుండి తీసుకొని వెళతాడటగా? అంటూ అడగడం మొదలు పెట్టారు." ("ఈ రోజు తర్వాత ఏలీయా నీ యజమానిగా ఉండడు, నిన్ను నడిపించడు.") ప్రతిసారి "ఔను

నాకు తెలుసు మౌనంగా ఉండండి.” బహుశ “ఔను మనందరికి తెలుసు, ఏలీయా గారికి యిదే ఆఖరి రోజు” అయినా అది ముఖ్యం కాదు. ఏది ముఖ్యమంటే, ఆ సంగతి ఆయనే యింకా కాసేపటికి చెబుతాడు నోరుమూసుకొని వినండి” అని ఎలీషా జవాబిచ్చినట్టుంది.[4]

ఆ ప్రవక్త విద్యార్థులతో ఏలీయా ఏమి చెప్పియుంటాడు? యిక్కడ ఏలీయా సందేశం అటు మోషే యెహోషువలు చేసిన వీడ్కోలు ప్రసంగంలా ఉంది లేదా యేసు తన శిష్యులతో యోహాను 14-16 అధ్యాయాల్లో చేసిన వీడ్కోలు ప్రసంగంలా ఉన్నది. బహుశ అతని సందేశాన్ని ఈ క్రింది ప్రార్థనతో ముగించి యుంటాడు:

> నేనికను లోకములో ఉండను గాని వీరు లోకములో ఉన్నారు; నేను నీయొద్దకు వచ్చుచున్నాను. పరిశుద్ధుడవైన తండ్రీ, మనము ఏకమై యున్నలాగున వారును ఏకమై యుండునట్లు నీవు నాకు అనుగ్రహించిన నీ నామమందు వారిని కాపాడుము (యోహాను 17:11).

ఏలీయా ఈ ప్రవక్తల పాఠశాలలు ఎందుకు దర్శించినాడో అతనేమి చెప్పినాడో అన్నది ముఖ్యం కాదు గాని ఒకటి మాత్రం వాస్తవం: ఏలీయా ఈ భూమిపై తన ఆఖరి జీవితాన్ని దేవుని సేవలో నిమగ్నమై పని చేశాడు!

కొన్ని సంవత్సరాల క్రితం, ఇంగ్లాండ్‌లో ఒక బోధకుని, ఒక వేళగనుక భూమిమీద అతని ఆఖరి రోజు అని ఎరిగివుంటే అతనేం చేస్తాడు అని. అతనాక్షణం ఆ ప్రశ్న గురించి ఆలోచించి జవాబు చెప్పాడు, “నేను ఉదయాన్నె 6.00 గంటలకు నిద్ర లేచి, ఒక గంటసేపు ప్రార్థన చేసుకుంటా, తర్వాత టిఫెన్ చేస్తాను, తర్వాత కొంత సేపు బైబిలు పఠనం చేస్తాను, తర్వాత కొంచెం ఆల్పాహారం, యిక కొందరిని దర్శిస్తాను, వైద్యశాలల్లో పేషెంట్లుని దర్శిస్తాను. ఇంటికొచ్చి భోంచేస్తా, కొంచెం సేపు విశ్రాంతి మరలా విసిటింగ్‌కు వెళతాను. వారం మధ్యలో సంఘంలో జరిగే ఆరాధనకెళతాను యింటికొచ్చి భోంచేస్తాను, కొద్ది సేపటి తర్వాత టీగాని కాఫీగాని త్రాగి పడుకుంటాను” అన్నాడు, అంటే, అతను సామాన్యంగా రోజు చేసేవే చేస్తున్నాడు. ఔను *ప్రతి రోజు* ప్రభువు సేవలో తరించడమే అతని జీవిత లక్ష్యం.

మనమంతా బిజీ బిజీగా ఉండటం మంచిదే గాని ఒట్టి ఒట్టి బిజీ కాదు సుమా! కేవలం *దైవ సేవలో* బిజీగా నిరంతరం పని కలిగియుండడం మంచిది. ఆయన మనం ఏంచేయాలో చెప్పియున్నాడు. ఆ పని చేస్తూ మనం బిజీగా ఉండాలి.

## నీ ప్రభావము మంచిగా యితరుల మీద ఉండేలా ఆఖరి దినం గడుపుము (2:2-10)

కొంతమంది, ఈ భూమిమీద వారి జీవితంలో ఆఖరి రోజు అని గ్రహించినప్పుడు ఆ రోజు ఎన్నో అవకతవకలను సరిజేసుకోడానికి బోలెడంత సమయం దారపోస్తారు. యిక యితర విషయాల్లో వారు ప్రారంభించిన కొన్ని మంచి పనులు ఎప్పటికీ ఆగకుండ కొనసాగాలని అభిలషిస్తారు. నిశ్చయత చేసుకుంటారు. ఏలీయా కూడ (దేవుని నడపింపుతో) ఆ పనే చేస్తున్నాడని నేననుకుంటాను. ప్రవక్తల పాఠశాలలను సందర్శించాడు, చివరకు బరువు బాధ్యతలు ఎలీషాకు అప్పగించాడు.

> అంతట ఏలీయా – యెహోవా నన్ను యొర్దానునకు పొమ్మని సెలవిచ్చియున్నాడు గనుక నీవు దయచేసి యిక్కడ ఉండుమని ఎలీషాతో అనగా అతడు – యెహోవా జీవముతోడు నీ జీవముతోడు, నేను నిన్ను విడువనని చెప్పెను గనుక వారిద్దరు ప్రయాణమై సాగి వెళ్లిరి.
>
> ప్రవక్తల శిష్యులలో ఏబదిమంది దూరమున నిలిచి చూచుచుండగా వారిద్దరు యొర్దానునది దగ్గర నిలిచిరి (6, 7 వచనాలు).

యెరికోలోని "బోధకుల పాఠశాలలో" ఏబైమంది విద్యార్థులున్నారు. సేవను కొనసాగించడానికి యిది మంచి సంఖ్యకదూ! ఈ యేబైమంది నిలబడి వారికెదురుగా అల్లంత దూరంలో ఏమి జరగబోతుందో ఉత్కంఠతో చూస్తున్నారు. యెరికో చుట్టూ ఎత్తైన గుట్టలున్నాయి. వీరు ఏదో ఒక గుట్టమీదకు ఎక్కి చూచినట్లయితే వారికి అనేకమైళ్ళ దూరంలో ఏలీయా, ఎలీషాలున్నారు.

ఏలీయా ఈ లోక చివరి ఘడియలు సమీపిస్తున్న సమయంలో, ఒక ఆసక్తికరమైన సంఘటన జరిగింది:

> అంతట ఏలీయా తన దుప్పటి[5] తీసుకొని మడతపెట్టి నీటిమీద కొట్టగా అది ఇవతలకును అవతలకును విడిపోయెను గనక వారిద్దరు పొడినేలమీద దాటిపోయిరి (8 వచనం).

ఏలీయా తన దుప్పటిని తీసి ఒక కర్రలాగ చుట్టి నీళ్ళను కొట్టగానే – మోషే గనుక ఎర్ర సముద్రాన్ని కొట్టినట్టు, నీళ్ళు రెండు పాయలుగా చీలి దారి తెరచుకుంది, ఈ యిద్దరు వ్యక్తులు ఆరిన త్రోవన నడుచుకుంటు వెళ్ళినారు అంటే ఆ రోజుల్లో యెహోషువ అతని సైన్యం యొర్దానును ఎలా దాటినారో అలా దాటారు (యెహోషువ 3:17).[6]

> వారు దాటిపోయిన తరువాత ఏలీయా ఎలీషాను చూచి – నేను నీయొద్దనుండి తీయబడకమునుపు నీకొరకు నేనేమి చేయకోరుదునో దాని నడగుమని చెప్పగా ఎలీషా – నీకు కలిగిన ఆత్మలో రెండుపాళ్లు నా మీదికి వచ్చునట్లు దయచేయుమనెను (9 వచనం).

"రెండంతలు" ఏలీయా యొక్క ఆత్మను కావాలని ఎలీషా కోరినప్పుడు ఏమని గ్రహిస్తున్నామంటే ఏలీయా కంటె రెండంతల శక్తి కావాలని కోరినాడని తెలుస్తుంది. తర్వాత తరలిపోయే అధ్యాయాల్లో ఎలీషా ఏలీయా కంటె రెండంతల శక్తి సామర్థ్యాలు పొందినట్టేమి మనకు అనిపించదు. ఏలీయాకు ఒక ఆత్మీయ వారసునిగా ఉండాలని బహుశ ఎలీషా కోరుకొనివుంటాడు. పెద్ద కుమారుని సహజంగా "రెండింతల ఆస్తి" సంతరిస్తుంది (ద్వితీయోపదేశకాండము 21:17). ఎలీషా ఏలీయాను ఒక ఆత్మీయ తండ్రిగా భావించాడు (12 వచనం).

"నీవు అడిగినది కష్టతరముగానున్నది" అన్నాడు ఏలీయా (10ఎ వచనం). ఇది "కష్టతరమైనది" ఎందుకంటె దేవుడే మన విన్నపాలు మనకనుగ్రహించేవాడు కాబట్టి. ఏలీయా దానిని స్వయంగా చేయలేడు. ఎలాగైనా యిక్కడొక షరతు ఉన్నది: "అయితే – నీయొద్దనుండి తీయబడినప్పుడు, నేను నీకు కనబడినయెడల ఆ ప్రకారమే నీకు లభించును, కనబడనియెడల అది కాకపోవునని చెప్పెను" (10బి వచనం). (ఏలీయా ఎత్తబడినప్పుడు ఎలీషా *ఉన్నాడు* గనుక అతను "రెండింతల ఆత్మను" తప్పక పొందియుంటాడు, మరియు

ఏలీయా దుప్పటి కూడ ఎలీషా మీద పడింది.)

ఏలీయా తన సేవలో ద్విగుణీకృతుడయ్యాడా లేదా విఫలం చెందాడా? అతడు బయలు మతాన్ని రూపుమాపడానికి పంపించబడినాడు. మరి అది అతను నెరవేర్చాడా? అహాబు దిక్కుమాలిన చావుచచ్చినప్పటికి, అతని కమారుడు అహజ్యాకు బయెల్జెబూబు కావలసివచ్చింది. ఈ బయలు ఆరాధన 10వ అధ్యాయం వరకు జరిగింది అంటే యెహు వచ్చి అన్య దేవతలకు మ్రొక్కిన వారినందరిని ఊచకోత కోయించి మట్టుపెట్టినప్పుడు రూపుమాసి పోయింది. అలాంటప్పుడు ఏలీయా విఫలమయ్యాడా?

లేదు, అతను విఫలుడవ*లేదు!* అతడు మూడు విధాలుగా విజయవంతుడైనాడు: (1) అతడు తన శాయశక్తులా దేవుని చిత్తాన్ని జరిగించాడు. దేవుడు ఎవరిని ఎక్కువగా కోరడు. (ఈలాంటి సూచనను నేను ఈ మధ్య చూచాను: "దేవుడు మన యొక్క శ్రేష్ఠమైన దాన్ని కోరతాడు, అంతేగాని దానికి మించింది కాదు").

(2) అతను అడ్డుకోవడం వల్ల బయలు ఆరాధన కొంత కుంటుపడింది. ఉత్తర ఇశ్రాయేలులో ప్రవక్తల పాఠశాలలు నిరాటంకంగా నిర్వహించబడినాయంటే ఏలీయా రంగంలోకి దిగినట్టే. మూడవ అధ్యాయంలో మనం చూచినట్లయితే, ఇశ్రాయేలీయుల ప్రజల పరిపాలనలోకి వచ్చిన మూడవ రాజు దుష్టుడైనప్పటికి, "తన తండ్రి నిలిపిన బయలు దేవతా స్తంభమును తీసివేసెను" (2 వచనం).

(3) అంతే గాక, అతడు ప్రారంభించిన వాటిని తన తదనంతరం కొనసాగించడానికి ఎంతో నమ్మకస్తులైన వారిని నియమించినాడు. ఏలీయా లేనట్టయితే ఎలీషా లేడు – ఇక ప్రవక్తల పాఠశాలలే లేవని చెప్పాలి.

ఏలీయా ప్రభావం శాశ్వత కాలంగా నిలిచి పోతుంది. త్వరలో రానైయున్న మెస్సీయను గూర్చిన మార్గం సరళం చేసే వ్యక్తిని గూర్చి మలాకీ ప్రస్తావించినప్పుడు, అతడు "ఏలీయా"యే అన్నాడు. మలాకీ బాప్తిస్మమిచ్చు యోహాను ఏలీయా ఆత్మతో నింపబడి వస్తాడన్నాడు (లూకా 1:17). యేసు కూడ తన చుట్టూ జరుగుతున్న పాపాన్ని చూచి సహించలేక త్వరలో అగ్ని కురిపించే ప్రవక్త రాబోతున్నాడు అని జ్ఞాపకం చేశాడు. అప్పుడు ప్రజలనుకున్నారు, ఆ వచ్చేవాడు ఏలీయా అవతారంలో వస్తాడు అనుకున్నారు. రూపాంతర కొండమీద యేసుతో మోషే, ఏలీయాలు ప్రత్యక్షమయ్యారు. పౌలు యాకోబులవలె యేసు తన పరిచర్యలో బోధల్లో ఏలీయా జీవితాన్ని వాడుకొంటూ అనేక పాఠాలు నేర్పించినాడు. యేసు మరణ సమయంలో ఏలీయాను పిలిచాడని ప్రజలు నమ్ముచున్నారు. సంప్రదాయ యూదులు పస్కాపండుగ సమయంలో భోజనపు బల్ల వద్ద ఏలీయాకు ఒక స్థలాన్ని ప్రత్యేకిస్తారు, మరియు సున్నతికి సంబంధించిన వారి ఆచార వ్యవహారాల్లో సైతం అతనికొక ప్రత్యేక స్థానం ఉంది.[9]

మనం ఒక రోజున ఈ లోకాన్ని విడువవలసిందే కాని మన తదనంతర ప్రభావం ఎలావుంటుందో మరి హేబెలు మరణాంతరం కూడ మాట్లాడుతున్నాడు (హెబ్రీయులకు 11:4), ఎంతో మంది కొన్ని కారణాలవల్ల, దీర్ఘకాలిక వ్యాధులవల్ల చావుకు దగ్గర పడుతున్నామని గ్రహించినప్పుడు ఈ విషయం ఆలోచిస్తారు. ఇక వాళ్ళ పిల్లలతో మనవళ్ళ మనమరాండ్రతో చాలా లోతుగా అత్యవసరమన్నట్టు మాట్లాడతారు (మా తాతగారు డాకస్ గారంతే మాట్లాడేవాడు) కొంతమంది పత్రికలు వ్రాస్తారు, తర్వాత తరం వారు చదువుకోవాలని కొందరు క్యాసెట్స్ తయారు చేస్తారు, వీడియోలు సిద్ధం చేస్తారు. కొందరైతే వారికి తెలిసిన

కొందరు ఆత్మీయులతో సంభాషించి, సంప్రదించి నమ్మకమైన క్రైస్తవులుగా ఉండాలని వారిని ప్రోత్సహిస్తుంటారు. ఇంకా తీర్మానం అనగా వారి మరణానంతరం శాసనం చేయని వారితో చేయిస్తారు. కొందరు సేవా దృక్పథంతో చేస్తారు. ఒక క్రైస్తవ పాఠశాల నిర్మాణానికని, కొందరు బోధకులు పాఠశాల ప్రారంభించాలని తీర్మానం చేస్తూ వారి తదనంతరం సువార్త ప్రచారం నిరాటంకంగా జరగాలన్న అభిలాష చూపిస్తారు. మంచిని కొనసాగించడానికి ముఖ్యంగా వారి తదనంతరం కొనసాగించడానికి *దేన్ని చేయడానికైనా* సిద్ధంగా ఉంటారు.

కొన్ని సంవత్సరాల క్రితం,[10] నేను పాట్రిషియా ఆన్ హోల్ అనే యువతి సమాధి క్రియలకు హాజరుయ్యాను. ఆమె క్యాన్సర్ వ్యాధితో మరణించింది. ఆమె అనేక నెలలుగా ఆమెను దుర్భరురాలిగా చేసే నొప్పితో బాధపడింది. యిక మరణ సమయం ఆసన్నమయ్యే సరికి మూడు రోజులుగా ఆమెకు ఎలాంటి బాధలేకుండ జీవించింది అందుచేత ఆ చివరి మూడు రోజులు ఆమె ఎంతో మేలుకరమైన రీతిగా తన సమయాన్ని గడిపింది. తన ముగ్గురు పిల్లలను దగ్గర చేర్చుకుని అసలు మరణం అనేది ఏంటో అనేదాన్ని వివరంగా వివరించింది, ఒక్క మాటలో చెప్పాలంటే తన మరణానికి వారిని మానసికంగా సంసిద్ధులుగా చేసింది.

మన జీవితం ఈ భూమి మీద రేపటితో ఆఖరి అని తెలుసుకున్నట్టయితే మనమే కాదు అనేకుల కార్యక్రమాలు యిలాగే ఉంటాయి.

## నీవు నీ చివరి దినాన్ని తప్పనిసరిగా పరలోకానికెళ్తున్నావన్నట్టు గడుపుము (2:11-18)

తన చివరి రోజు అతను చురుగ్గా చేసిన కార్యక్రమాల ద్వారా ఏలీయా పరలోకానికెత్తబడలేదు, కాని అతని చివరి రోజు అతని కార్యక్రమాలు ముమ్మరం చేశాడు. తన జీవిత విలువల్ని ఉద్దేశాన్ని పూర్తిగా ముమ్మరం చేశాడు అన్నట్లుగా యిక ముందు వచనాల్లో చూడ బోతున్నాం:

"వారు [ఏలీయా మరియు ఎలీషా] ఇంక వెళ్లుచు మాటలాడుచుండగా ..." (11ఎ వచనం). ఆ దృశ్యం నాకెంతో యిష్టం: ఇద్దరు స్నేహితులు నడుస్తూ మాట్లాడుకుంటూ వెళ్లడం. ఏలీయా యొక్క చిట్టచివరి జీవిత ఘడియలు ఏదో గొప్పవేడుకగా అతనేదో కార్యాచరణలో నిమగ్నమైనప్పుడు జరిగిన విషయం కాదు, అతడు మోకరించి ప్రార్థించినప్పుడు జరగలేదు సుమా! కాని ఎలీషాతో మాట్లాడుతూ నడుస్తుంటే జరిగింది. మన దేవుని ఆరాధించునప్పుడో లేక ప్రభువు కోసం ఏదో గొప్ప పని చేస్తున్నప్పుడో మన అంతిమ ఘడియ మరణం సంభవిస్తే మంచిదని మన ఉబలాట పడవచ్చు కాని ఎలాంటి అవకాశాల్లో వస్తుందో చెపుతాం మరణ సంభవం ఆకస్మాత్తుగా జరుగుతుంది (ఏదేమైనప్పటికి మరణానికి మనం ఎప్పుడూ సంసిద్ధంగా ఉండాలని యిది స్పష్టం చేస్తుంది.)

"ఇదిగో అగ్ని రథమును అగ్ని గుఱ్ఱములును కనబడి వీరిద్దరిని వేరు చేసెను" (11బి వచనం). కొన్ని కొన్ని పురాతన ప్రతుల్లో "రథము" (ఏకవచనం) మరికొన్నిటిలో "రథాలు" (బహువచనం) వ్రాయబడివున్నది. ఇదంతా కూడ దేవుని సైన్యాన్ని గురించిన వర్ణనతో గమనించవచ్చు. 2 రాజులు 6:17లో, ఎలీషా యొక్క సేవకుని నేత్రములు తెరువబడి ఉన్నప్పుడు దేవుని మహా గొప్ప సైన్యాన్ని చూడగల్గియున్నాడు, "వాడు ఏలీయా చుట్టును

పర్వతము అగ్ని గుఱ్ఱములచేత రథములుచేతను నిండియుండుట చూచెను." ఈ కథలో "ఈ రథాలు" దేవుని దూతలు అని చెప్పవచ్చు.[11] లూకా 16:22లో, "లాజరు చనిపోయినప్పుడు అతడు దూతల చేత అబ్రహాము రొమ్మునకు కొనిపోబడినాడు." ఇక్కడ జరిగింది అదే. దేవుని అగ్ని మనిషి ఈ భూమిని విడిచిపెట్టే క్షణం ఆసన్నమైంది, అప్పుడు దూతలు అతన్ని కొనిపోవడానికి దిగివచ్చారు సుమా!

"అప్పుడు ఏలీయా సుడిగాలిచేత ఆకాశమునకు ఆరోహణమాయెను" (11సి వచనం). ఇదొక తుఫాను గాలి అయ్యుండకపోవచ్చుగాని ఇదొక పెద్ద సుడిగాలి శక్తివంతమైనదిగా వచ్చినదని చెప్పాలి. పెద్ద దుమ్ము ధూళి పెద్ద ఎత్తున లేచింది దాంట్లోనుండి ఏలీయా పై కెళ్ళిపోయినాడు!

ఇక్కడ "పరలోకానికి" అని కాదు అంటే అది వేదాంతపరమైన వ్యాఖ్యం అయ్యుంటుంది. ఏలీయా హేడీస్‌కు దాటి, ఆ తీర్పు దినం దాటి పరలోకానికి వెళ్లిపోయినాడని కాదు సుమా! ఇలా అయినట్లయితే యేసు వలె గాలిలో పైకి ఆరోహణమవునప్పుడు ఆయన శిష్యులంతా తేరి చూచిన సంఘటనలా వుంటుంది. దీన్ని కొంత ముందుకెళ్ళి ఆలోచిస్తే, ఏలీయా జీవితంలో ప్రతి రోజు యెహోవా దేవుని సముఖంలో నిలబడి ఆయన చిత్తాన్ని నెరవేరుస్తూ "భళా నమ్మకమైన మంచి దాసుడా" అని అనిపించుకోవడం అతని అనుభవంలో మామూలేనని గ్రహించియున్నాము గనుక దీన్ని ప్రత్యేకంగా వివరించే అవసరం లేదుకదా!

"నా తండ్రీ నా తండ్రీ, ఇశ్రాయేలువారికి రథమును రౌతులను నీవే అని కేకలువేసెను; అంతలో ఏలీయా అతనికి మరల కనబడక పోయెను" (12ఎ వచనం). యిక్కడ ఎలీషా తన కళ్ళ[12] ముందు జరిగిన దృశ్యాన్ని ఉన్నదున్నట్లు మనకందిస్తున్నాడని గ్రహిద్దాం. యిదే రీతిగా మనం 13వ అధ్యాయంలోకి కొనసాగినామంటే ఆ అధ్యాయం 14 వచనంలో ఎలీషా మరణ సమయంలో కూడ యివే మాటలు వల్లించబడినవి, వాస్తవానికి అగ్ని రథం కనిపించకపోయినప్పటికి. 13వ అధ్యాయంలో దేవుని పరలోక సైన్య సమూహం గురించి కాదుగాని, ఎలీషా ఒక్కడిని గురించే చెప్పబడింది. 2:12 ఏలీయా గురించి కాదు గాని అతను కొనిపోబడడానికి వాడిన వాహనం గురించి చెప్పబడింది, "ఇశ్రాయేలు రథాలు, అశ్వాలు (అశ్వదళం)" అదంతా దేవుని సైన్యాన్ని సూచిస్తుంది. "దేవుని యొక్క వ్యక్తి అనబడిన సైనిక దళం బయలు వెళ్ళింది. మనమేం చేద్దాం?"

"అప్పుడు ఎలీషా తన వస్త్రమును పట్టుకొని రెండు తునకలుగా చేసెను" (12బి వచనం). యిది తీవ్రమై దుఃఖానికి ఒక చిహ్నం అని చెప్పవచ్చు. ఎలీషా చలించిపోయాడు.

"మరియు ఏలీయా దుప్పటి క్రింద పడగా అతడు దాని తీసికొని యొర్దాను ఒడ్డునకు వచ్చి నిలిచెను" (13 వచనం). యిక అంతా వృథా అయినట్టేనా? "ఒంటిమీదినుండి క్రిందపడిన ఆ దుప్పటిని పట్టుకొని నీటిమీద కొట్టి – ఏలీయా యొక్క దేవుడైన యెహోవా ఎక్కడ ఉన్నాడనెను" (14ఎ వచనం). అతడు, "ఏలీయా ఎక్కడ?" అని అడగలేదు. ఏలీయా ఎక్కడవున్నాడో అతనికి తెలుసు. యిక్కడ ప్రశ్న ఏమంటే, "ఏలీయా యొక్క దేవుడు ఎక్కడవున్నాడు? ఏలీయా వెళ్లిపోయాడు సరిగాని మరి అతను వెళ్లిపోయినా అతని దేవుడు మాత్రం మనతో ఉంటాడా లేదా?"

దేవుని యొక్క గొప్ప యోధుడు మరణించాడు అంటే దేవుడు కూడ మరణించాడని కాదు, సేవకుడు చనిపోయినట్టే ఆయన చనిపోడు. ఆ దుప్పటిని తీసికొని పనిచేయడానికి

సంసిద్ధులైన వారున్నంతవరకు దేవుడు పనిచేస్తూనే ఉంటాడు! “అతడు ఆ దుప్పటితో నీటిని కొట్టగా అది ఇటు అటు విడిపోయినందున ఎలీషా అవతలి యొడ్డునకు నడిచిపోయెను” (14బి వచనం). ఔను, దేవుడు పనిచేస్తునేయున్నాడు. ఔను, దేవుడు సజీవుడైయున్నాడు, చురుగ్గా పనిచేస్తున్నాడు ముఖ్యంగా ఎలీషా పక్షంగా పనిచేస్తున్నాడు. ఏలీయా విడిచిపెట్టి వెళ్లిన సేవ కొనసాగుతునే ఉంటుంది కూడ.

> యెరికోదగ్గరనుండి కనిపెట్టుచుండిన ప్రవక్తల శిష్యులు అతని చూచి – ఏలీయా ఆత్మ ఎలీషామీద నిలిచియున్నదని చెప్పుకొని, అతనిని ఎదుర్కొనబోయి అతనికి సాష్టాంగ నమస్కారము చేసిరి (15 వచనం).

యిక మిగతా చరిత్ర ప్రవక్తల కుమారులతో ముడిపడియున్నది, వారు ఏలీయా దేహం ఎక్కడ ఉన్నదో వెదకడానికి పనిగట్టుకున్నారు. అంతా వృథా, కనుక్కోలేకపోయారు (16–18 వచనాలు).

ఆహా! ఒక ఘనమైన జీవితానికి ఎంతో ఘనమైన ముగింపు.

బహుశ ఈ విధంగా మీరు ఆలోచిస్తున్నారేమో, “అది మాత్రం ఏలీయాకు ఒక్కనికే దగిందని, చరిత్ర అంతటిలో ఇద్దరు వ్యక్తులే చావు చూడకుండ ఈ లోకాన్ని విడిచిన వారు. మరి నాకన్నీ ఎదరు దెబ్బలే. వారికి చెందిన భాగ్యం నాకు అందదనుకుంటా” అంటూ కొంత నిరుత్సాహ పడివుంటారు. ఎందుకలా అనుకుంటారండీ, మీకు నాకు మనందరికి ఇలాంటి మహా గొప్ప భాగ్యం త్వరలో రాబోతుంది సుమా! మనం జీవించియుండగానే క్రీస్తు రాకడ సంభవిస్తే మనం కూడ:

> అర్భాటముతోను, ప్రధాన దూతశబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము (1 థెస్సలొనీయులకు 4:16, 17).

క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు మనం గనుక బ్రతికేవున్నామంటే మార్పుచెందుతాము. ప్రభువును చేరుకోడానికి ఎత్తబడతాము, అనగా బ్రతికివుండగానే అయితే, ఒకవేళ ముందే మరణించినవామనుకోండి, అది యింకా ఆశ్చర్యకరంగా ఉంటుంది, మనం నూతన శరీరాలతో ఏలీయా గనుక ఎలా ఎత్తబడినాడో అలాగే మనం కూడ ఎత్తబడతాము (1 కొరింథీయులకు 15).

ఇంతవరకు మనం గ్రహించినదాని మర్మమేమంటే ఈ భూమిపై మన ఆఖరి రోజున మనం సిద్ధపాటు కలిగి ఉండాలన్నదే.

## ముగింపు

“ఈ భూమిపైన మన ఆఖరి రోజు ఎలా గడపాలి” అన్న దాని మీద ఐదు సలహాలను పునః పరిశీలన చేద్దాం: దేవుని చిత్తాన్ని నెరవేర్చడానికి ఆ దినమును గడుపుము, దైవ భక్తిగల

స్నేహితులతో గడుపుము, దేవుని సేవచేయడంలో గడుపుము, మంచికోసం నీవు పడుతున్న ప్రయాస ప్రభావాలు భవిష్యత్‌లో ఎప్పటికీ నిలిచేలా ఉండేట్టు ఆరోజు ప్రవర్తించు, నీవు తప్పక పరలోకానికి వెళుతున్నావన్న నిరీక్షణతో గడుపుము.

కొందరనవచ్చు, "ఆఖరి రోజు ఎప్పుడొస్తుందో మనకు తెలియదు" అని. అది వాస్తవమే (అంటే ఒక న్యాయవాది గనుక చెబితే తప్ప) యిక అది మనలను పూర్తిగా నిరుత్సాహానికి గురి చేస్తుంది: ఈ భూమి మీద ప్రతి రోజు నీ జీవితంలో ఆఖరి రోజు అన్నట్టు గడుపుతావు. యేసు యిలా అన్నాడు, "కావున ఏ దినమున మీ ప్రభువు వచ్చునో మీకు తెలియదు గనుక మెలుకువగానుండుడి" (మత్తయి 24:42).

నీవు ప్రభువు రాక కోసం సంసిద్ధంగా ఉన్నావా?

---

సూచనలు

[1]ఆ పర్వత శ్రేణి ప్రాంతంలో ఈ గ్రామం అనామకమైంది అన్న అవకాశమున్నది. [2]నాకొక విషయం మనస్సులో నిర్ధారణ అవుతుంది, మనం కారు నడుపుకుంటూ వెళుతుంటే ఏలీయా ప్రక్కనే నడుస్తున్నాడు. నీ ఎదురుగా ఉన్న శ్రోతలు ఈ విషయాన్ని వ్యక్తిగతంగా ఆపాదించుకోనివ్వండి, వారికి బాగా పరిచయమయిన పట్టణాలను ఊహించుకోనివ్వండి. [3]2 రాజులు 3:11 ప్రకారం, అతడు ఏలీయా చేతులమీద నీళ్ళుపోసేవాడు అని పిలువబడినట్లుంది. [4]ఇతర అనువాదాలు "మౌనంగా ఉండుము" అని అంటున్నాయి. దీని అసలు అర్ధమేమంటే కంగారు పడవద్దు. నిరుత్సాహపడవద్దు అని (ఎందుకంటె ఏలీయా వెడలిపోవుచున్నాడు కాబట్టి)." [5]అంటే అది అతని భూజాల మీదనుండి కిందవరకు కొంత వదులువదులుగా జాలువారుతున్న అంగీ అనవచ్చు. సెప్టుజెంట్ ప్రచురణ అది "గొఱ్ఱె చర్మపు చొక్కా" అని తెలుపుచున్నది. [6]ఒకవేళ వారిద్దరు ఎదురెదురుగా వెళ్లినట్లయితే అని. [7]ఇంకా పూర్తి వివరణలు రాబోయే తరువాతి పాఠంల్లో వివరించబడ్డాయి. [8]ఏలీయా యొక్క ప్రభావం జ్ఞాపకాలు నిత్యంగా నిలిచాయని చెప్పాలి. ఆ దినాల్లో అతని సందేశం అతని మరణం తదనంతరం ఆ ప్రసంగాలు ఎలీషా చేశాడు (2 దినవృత్తాంతములు 21:12). ఈ సందేశం గురించి ఎక్కువ తెలుసుకోవాలని మనకెంతో యిష్టంగా ఉంది ఎందుకంటె ఏలీయా ఆ మాటలు స్వయంగా తన యజమాని దగ్గరనుండి వ్రాసినాడు. [9]ఏలీయా చావు రుచి చూడకుండ పరలోకానికి ఎత్తబడినాడు. కొంతమంది యూదులనుకుంటారు ఏలీయా పరలోకంలో ఎక్కడో మర్మంగా జీవిస్తున్నాడు. ఏ సమయంలో భూమిమీదకు రావాలన్నా వస్తాడు అని. యింకా కొందరేమనుకుంటా రంటే మెస్సీయ రాక ముందే అతనొస్తాడని. మెస్సీయా ముందుగానే వచ్చియున్నాడు. ఏలీయా పట్ల మన గౌరవం అలాగే నిలిచియున్నది. [10]మార్చి 7, 1986.

[11]కీర్తనలు 104:4 కూడ చూడుము ఆ వాక్య భాగంలో దూతలు "అగ్ని జ్వాలలుగా" అభివర్ణించబడ్డారు. [12]గుఱ్ఱాలు, రథాలు అదృశ్య రూపాలు అని కొందరు ఆలోచిస్తారు. అలా అయినప్పటికి ఎలీషా చూడడానికి మంచి అవకాశం ఉంది (గమనించు 2 రాజులు 6:16, 17).

---

## దృశ్య సాధనాల-నోట్స్

ఈ పాఠ్య అంశాన్ని వ్రాసిన ఒక పెద్ద కార్డుబోర్డు సిద్ధంచేసుకొనుము. తర్వాత ప్రతియొక్క ప్రాముఖ్యమైన పాయింట్ల కోసం కొన్ని పెద్ద కార్డులను సిద్ధంచేసుకో. ఉదాహరణకు **"దేవుని చిత్తాన్ని జరిగించడానికి నీ చివరి దినం గడుపుము"** అంటూ తాటికాయంత అక్షరాలతో ఉన్న కార్డుబోర్డు. ఈ కార్డులన్ని ఆయా కీలక అంశాలను ప్రదర్శించడానికి అందరికి కనబడే తట్టు పులిపీఠంమీద పెట్టడమైనా చేయాలి లేదా చేత్తో ఎత్తి పట్టుకొని అందరికి కనబడేతట్టు చేయాలి. ఇంకోవిధంగా వినియోగించవచ్చు. ఫ్లానల్ బోర్డు ద్వారా ప్రదర్శించడం ద్వారా కూడ. (ఒకవేళ మీకు కంప్యూటర్ యింట్లో ఉన్నట్లయితే ఎంతో చక్కగా ఈ అంశాలను చేసి చూపించవచ్చు.)

## పాఠం యొక్క సంక్షిప్త వర్ణన

**పరిచయం**

A. ఒక వ్యక్తి యొక్క ఆఖరి దశకు సంబంధించిన వివరణాత్మకమైన విషయాలను 2 రాజులు 2వ అధ్యాయంలో ఉన్నది. ప్రపంచ చరిత్రలో చావు రుచి చూడకుండ పరమునకెత్త బడినవారు యిద్దరే యిద్దరు. హనోకు (ఆదికాండము 5) మరియు ఏలీయా (2 రాజులు 2).

B. "భూమిమీద మీ చిట్టచివరి రోజు ఎలా గడుపుతారు" అనే దాని గూర్చి ఏలీయా ఎలా గడిపినాడో అనే దాని వివరణ 2 రాజులు 2లో వివరించబడడం గమనిద్దాం.

### I. మీ చివరి రోజు దేవుని చిత్తాన్ని నెరవేర్చుచు గడపండి (2:1, 2).

A. వాస్తవానికి ఏలీయాకు కూడ అతని చివరి రోజేంటో తెలియదు. అయినప్పటికి దేవుడు తనను ఎక్కడకి వెళ్లమంటే అక్కడకు వెళ్లాడు, దేవుడు తనను ఏది చేయమంటే అది చేశాడు. దేవుని చిత్తాన్ని నెరవేర్చడం అనేది – ప్రధానాంశంగా నెరవేర్చుచూ తన తనువు చాలించాడు.

B. ఆహా! ఎంత చక్కని మాదిరి ఇది మనకు!

### II. దైవ భక్తిగల స్నేహితులతో నీ చివరి దినాన్ని గడుపుము (2:1, 2).

A. ఏలీయా "ఒంటరి" వ్యక్తి అని దేవునికి తెలుసు, అందుకే అతనికి ఎలీషాను తోడు చేశాడు. ఎలీషా దినమంతా అతనితోనే యున్నాడు.

B. స్నేహితులు అనేవాళ్ళు ఎంతో అద్భుతమైనవాళ్ళు (ఆదికాండము 2:18; 1 సమూయేలు 23:16). ఈ భూమిమీద ఈ రోజు ఆఖరి రోజు అని మనకు తెలిసివుంటే యిక మనం ఆ రోజు మనలను ప్రేమించి ఆదరించినవారితో గడపడానికి ఎంతో సిద్ధంగా ఉంటాం. ముఖ్యంగా మన క్రైస్తవ జీవితంలో మనలను ఆత్మీయంగా బలపరచినవారితో గడుపుతాం.

### III. మీ ఆఖరి రోజు దేవుని సేవలో గడపండి (2:2–5)

A. దారితెన్ను లేని ప్రయాణం చేసిన ఏలీయాకు ఒక ఉద్దేశమంటూ ఉందా? బహుశ, బేతేలు, యెరికోలోని ప్రవక్తల పాఠశాలలను దర్శించే ఉద్దేశంతో అలా చేసివుంటాడు. అలా దర్శించడానికి అతనికిగల ఉద్దేశం, ఆ పాఠకుల పట్ల అతనికున్న అనుబంధం ఎలాంటిదో తెలియదుగాని ఏలీయా అయితే ఆ రోజంతా దేవుని సేవలోనే గడిపియున్నాడు.

B. మనమంతా కూడ అదేవిధంగా దేవుని సేవలో చురుగ్గా పాల్గొనవలసివుంది.

### IV. నీ ప్రభావం మంచిగా యితరుల మీద ఉండేలా ఆఖరి దినం గడుపుము (2:2–10).

A. ఏలీయా ప్రవక్తల పాఠశాలలను దర్శించిన పిదప తన తదనంతర సేవ ఎలీషాకు

అప్పగించాడు (దేవుని నడిపింపు వలన) తను చూపిన మాదిరి భవిష్యత్ సేవకోసం ఎలీషాను సంసిద్ధపరుస్తుంది అని నమ్మినాడు.

1. ఆ పాఠశాలలను ఏలీయా దర్శించిన పిదప, అతను, ఎలీషాయు యొర్దాను దాటినారు.
   a. ఏలీయా దుప్పటి తీసి నీటి మీద కొట్టి పాయలు చేశాడు. యిద్దరు కలిసి ఆరిన త్రోవలో నడిచినారు (8 వచనం).
   b. ఎలీషా "రెండంతల ఏలీయా ఆత్మ" తనకు కావాలని కోరుకున్నాడు. ఇదొక రీతిగా ఎలీషా ఏలీయా యొక్క ఆత్మీయ వారసత్వాన్ని కోరుకుని అడిగిన విన్నపం అని అర్థమవుతుంది (గమనించు ద్వితీయోపదేశకాండము 21:17).
2. ఏలీయా తన సేవలో ద్విగుణీకృతుడైనాడా విజయవంతుడైనాడా?
   a. బయలు మతాన్ని పూర్తిగా తుడిచిపెట్టలేక పోయాడు, అయినప్పటికి అతడు విఫలుడేమి కాలేదు.
      (1) అతడు దేవుని చిత్తాన్ని పూర్తిగా నెరవేర్చడంలో తన శక్తి సామర్థ్యాలతో విధేయుడైనాడు. యిక అంతే దేవుడు అతన్ని అడగలేదు.
      (2) అతను అడ్డుకోవడంవల్ల, జోక్యం చేసుకోవడంవలన బయలు ఆరాధనలు చాలావరకు మూలన పడ్డాయి, చాలావరకు అంతరించిపోయాయి (గమనించు 2 రాజులు 3:2).
      (3) తన తదనంతరం తనపని చేసేవారిని సిద్ధపరచి వెళ్ళినాడు.
   b. ఏలీయా ప్రభావం కాలాంతంవరకు శాశ్వతంగా నిలిచిపోతుంది.

B. మనమంతా ఏదో ఒక రోజు ఈ లోకాన్ని వదిలి పెట్టవలసిందే. మన తదనంతరం మన ప్రభావం ఎలా ఉంటుందో అన్నదాన్ని మనం గుర్తించుకోవాలి.

**V. నీవు నీ చివరి దినాన్ని తప్పనిసరిగా పరలోకానికెళ్తున్నావన్నట్టు గడుపుము (2:11-18).**

A. ఆ చిట్టచివరి రోజున ఏలీయా యొక్క జీవిత విధానం సేవా కార్యక్రమాలు ఎంత ముమ్మరంగా తయారయ్యాయంటే, చివరకు అతను సుడిగాలితో పరమునకు కొనిపోబడినంత స్థాయికి ఎదిగాయి గదా!

B. క్రీస్తు రాకడలోపల మనం చావకుండ బ్రతికున్నట్లయితే మన అంతిమ స్థితి కూడ అలాగే ఉండవచ్చు. అది మనం సిద్ధంగా ఉన్నట్లుయితే (1 థెస్సలొనీకయులకు 4:16, 17)! మనము ముందుగానే ఒకవేళ మరణించియుంటే, క్రీస్తు యొక్క రాకడకూడ యింకా సిద్ధంగా ఉంది (1 కొరింథీయులకు 15)!

**ముగింపు**

A. "నా ఆఖరి దినమేంటో నాకు తెలియదు" అని ఎవరైనా అనవచ్చు, మన

జీవితాల్లో ప్రతి రోజు ఈ లోకంలో ఆఖరి రోజు అన్నట్టు గడపవలయును (మత్తయి 24:42).

B. ప్రభువు యొక్క రాకడకు మీరు సిద్ధంగా ఉన్నారా – లేకా మీ చావుకా?